

**"నచోరహార్యం నచరాజ హార్యం నభ్రాతృభాజ్యం నచభారకారీ**
**వ్యయేకృతేవర్ధత ఏవనిత్యం విద్యాధనం సర్వధనప్రధానం"**

దొంగలచే అపహరించ వీలుకానిది, రాజులచే తీసుకొనబడనిది, అన్నదమ్ములు పంచుకొననిది, బరువుకానిదీ, ఖర్చుచేసినకొలది పెరుగునది అన్ని ధనములకు ప్రధానమయినది విద్య. అట్టి విద్యలో వేదవిద్య మిక్కిలి గొప్పది. వేదము యొక్క ఉపయోగమును తెలుపునది, సమాజమునకు దేవుని గురించి తెలుపునది ఆలయముల ద్వారా దేవుని చూపునది ఆగమవిద్య. అట్టి ఆగమవిద్యను కాపాడుట మనందరి కర్తవ్యము ఆగమ విద్యను నేర్చుకొను విద్యార్థులకు ప్రోత్సాహము ఇచ్చుట మన ధర్మము, బాధ్యత. అట్టి ఆగమవిద్యను బోధించు పాఠశాల ఈ ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానముచే నడుపబడుచున్నది. ఈ ఆగమపాఠశాలలో విద్యార్థులు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చి ఇచట ఆగమము నేర్చుకుంటున్నారు. ఆ చిన్నారులకు అగు పోషణఖర్చులో 3/4వ వంతు అనగా షుమారు రూ॥ 7,500/- లు ప్రభుత్వ సర్వశ్రేయోనిధి నుండి వచ్చుచున్నవి. 1/4 వ వంతు ద్వారకా తిరుమల దేవస్థానం నిధుల నుండి ఖర్చు పెట్టబడుచున్నది. ఈ మొత్తము ఒక విద్యార్థికి ఒక సంవత్సరమునకు సుమారు రూ॥ 2500/-లు అగుచున్నది. ఆసక్తి గల దాతలు వేదాభిమానులు ఒక విధ్యార్థికి 1 సంవత్సరమునకు అగు ఖర్చు రూ॥ 2500/-లు కాని, రూ॥ 1116/-లు కాని చెల్లించి ఒక విద్యార్థిని దత్తతగా స్వీకరించి వారి విద్యకు ప్రోత్సాహమిస్తూ తద్వారా వేదవిద్యలకు తద్వారా శ్రీ స్వామి వారికి ఇష్టులగుచు అన్ని రకముల శ్రేయస్సును పొందుదురుగాక.

ఈ ఆగమపాఠశాల 1980 సంవత్సరం తెలుగు సంవత్సరాలలో రౌద్రి నామసంవత్సర శ్రావణశుద్ధ దశమి సోమవారం సెప్టెంబరు 3వ తేదీన అప్పటి ధర్మకర్తలు శ్రీరాజా సూరానేని వేంకట రాజగోపాల నరసింహారావు బహద్దరు జమిందారు వారిచే మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కె.వి. నరసింహమూర్తి వారిచేత స్థాపించబడినది. తిరుమల తిరుపతి దేవస్థానముల ఆగమ పండితులు భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు వైయ్యాకరణ పంచానన బిరుదాంకితులు శ్రీ మత్పండిత రొంపిచెర్ల పార్థసారధి భట్టాచార్యుల వారి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారు రాష్ట్రములో పలు ప్రాంతములలో ఆగమ పాఠశాలలు స్థాపించాలనే నిర్ణయం చేస్తూ ఎనిమిది ఆగమ పాఠశాలలు మంజూరు చేసారు. వాటిలో ఒకటి ద్వారకాతిరుమలలోని శ్రీ వేంకటేశ్వర వైఖానస ఆగమ పాఠశాలగా నిర్ణయించారు. ఈ ఆగమ పాఠశాలలు నిర్వహించుటకు ఒక స్కీము నిర్ణయించి పాఠశాలకు అగు ఖర్చులో 1/4వ వంతు దేవస్థానం భరించునట్లు గాను, 3/4 వ వంతు సర్వశ్రేయోనిధి (సిజిఎఫ్) నుండి మాచింగ్ గ్రాంటు ఇచ్చునట్లు గాను రూపొందించబడినది. అప్పటి ప్రధానాధ్యాపకులు శ్రీమాన్ దేవి వేంకట నరసింహాచార్యులు గారు. ప్రస్తుతం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రధానార్చకులు శ్రీ పి.వి.ఎస్.ఎస్.ఆర్. జగన్నాధాచార్యులు గారు, శ్రీ పి.ఎ. సింరాచార్యులు గారు, అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులుగారు పాఠశాల మొదటి బ్యాచ్ విద్యార్థులే. ఆనాడు 25 మంది విద్యార్థులకు మాత్రం అనుమతితో స్కీము మంజూరు చేయబడగా 7మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభమయినది. క్రమక్రమంగా శ్రీమాన్ ప్రభాకరాచార్యులు గారి సహాయ సహకారాలతో శ్రీ దొరవారి అండదండలతో దినదిన ప్రవర్ధమానమయినది. 1983లో శ్రీమాన్ నరసింహాచార్యులు గారు అస్వస్థతకు గురయి పాఠశాల నుండి నిష్క్రమించారు. అప్పటి వరకు సంస్కృతం ఆగమం రెండూ వారే భోదించేవారు. 1984లో శ్రీమాన్ రొంపిచర్ల శ్రీనివాసాచార్యులుగారు సంస్కృతోపాధ్యాయులుగా చేరారు. 1985 జనవరి నెలలో అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులుగారు ఆగమ ఉపాధ్యాయుడుగా చేరటమయినది. 1989లో శ్రీ రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు గారు ఉద్యోగము నుండి విరమించారు. సరిగా అదే సమయంలో శ్రీమాన్ వేంకట సుధాకరరావు బహద్దరు జమీందారు వారు వంశపారంపర్య ధర్మకర్తలుగా, అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నాటి నుండి పాఠశాల చరిత్ర మలుపు తిరిగింది. పాఠశాలలో ఎప్పుడూ వందమంది విద్యార్థులు అధ్యయనం చేయాలి, రాష్ట్రంలో మన పాఠశాల గొప్పదిగా ఉండాలి, అని వారు అన్ని విధాల ప్రోత్సహిస్తూ పాఠశాలకు సొంత భవనం ఉండాలి, అని కోటిరూపాయల అంచనాతో స్వంత భవనాలకు ఏర్పాట్లు చేసారు. విద్యార్థులకు ఉపకార వేతనం దఫదఫాలుగా 100 రూపాయల నుండి 450 రూపాయల వరకు పెంచి అధ్యయనం సాఫీగా సాగాలి ఆగమ విద్యలు, వేద విద్యలను రక్షించాలని ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, వైద్య సౌకర్యం, యూనిఫాం, దుస్తులు ఒకటేమిటి ఏమి కావాలంటే వాటిని మంజూరు చేస్తూ పాఠశాలను బహుముఖంగా అభివృద్ధి పర్చటానికి తగు నిర్ణయాలు చేస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్య 100 చేరింది. దేవాదాయ శాఖ వారి పరీక్షలు ఒక క్రమంలో జరుగక విద్యార్థులు అసౌకర్యానికి గురవుతుంటే పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణతా పత్రాలు ఈ పాఠశాల ద్వారా మంజూరు చేయటానికి అనుమతి కోసం ప్రభుత్వం వార్కి నివేదించటం జరిగింది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో, అనేక ప్రాంతాలలో అర్చకులుగా, యాజ్ఞికులుగా అనేక కార్యక్రమాలు చేయిస్తూ మంచి కీర్తి ప్రతిష్టలను పాఠశాలకు తెచ్చి పెట్టారు.

**ఇంతటి గొప్ప వేదవిద్యలు, ఆగమవిద్యలను అభ్యసించు మరికొంతమంది విద్యార్థులకు అవకాశం కల్పించుచూ, ఆగమ, వేద విద్యలను రక్షించుటకు, ప్రోత్సహించుటకు ఆసక్తి గల వారు విద్యార్థులను దత్తత తీసుకొని ఒక సంవత్సరము లేదా మరికొన్ని సంవత్సరములు వారి చదువుకు అవసరమయ్యే మొత్తమును అనగా సం॥మునకు రూ॥ 2500/-లు సహాయముగా అందించవలసినదిగా కోరుతున్నాము. ఆసక్తి గలవారు దేవాలయములో లేదా దేవాలయ కార్యాలయములో సంప్రదించగలరు.**



1. రూ. 10,000/-లు ఆపై సొమ్ము ఇచ్చుదాతలకు సంవత్సరములో ఒకరోజు భోజనము, స్వామివారి దర్శనము, వసతి సౌకర్యము ఏర్పాటు చేయబడును.
2. రూ. 1,116/-ల నుండి 2516/-ల వరకు చెల్లించు విరాళము ఏ సంవత్సరమునకు ఉద్దేశించినదో ఆ సంవత్సరమునకే వర్తించును.
3. ఈ స్కీము దేవాదాయ చట్టమునకు లోబడి నిర్వహించబడుచున్నది. అవసరమైన యెడల ఉత్తర్వుల మేరకు ఏవైనా మార్పులు, చేర్పులు చేయుటకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు.
4. దేవస్థానము నందు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యఅన్నదాన ట్రస్ట ద్వారా ప్రతిరోజు నిత్యాన్నదానము నిర్వహించబడుచున్నది. మరియు గోసంరక్షణా పథకము నిర్వహించబడుచున్నది. కావున శాశ్వత అన్నదాన పథకమునకు లేదా గోసంరక్షణ పథకమునకు కూడా విరాళములు సమర్పించవచ్చును.

---

విద్యార్థి దత్తత నిమిత్తము భక్తులు చెల్లించు సొమ్ము **కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము, ద్వారకాతిరుమల** వారి పేర డి.డి. ద్వారా/చెక్కు, యమ్.ఒ. ద్వారా విరాళములు పంపవలెను.

---

## దాత యొక్క వివరములు :

1. దాత పేరు, పూర్తి చిరునామా : ______________________
   : ______________________
2. దాత తండ్రి పేరు : ______________________
3. దాత గోత్రము : ______________________
4. విరాళము మొత్తము : ______________________
5. బ్యాంకు పేరు చెక్కు/డి.డి. నెం : ______________________

దాత సంతకం.

OM OFFSET PRINTERS, KGM. 08744-242123, 9848142123